సహకార సంఘాల అభివృద్ధికి చర్యలు

- అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పెద్దపల్లి, మార్చి13: జిల్లాలోని వివిధ సహకార సంఘాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్‌లాల్ సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ సహకార రంగాలల్లో అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. డెయిరీ, మత్స్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను వినియోగిస్తూ సహకార సంఘాలను ఆర్థిక సంస్థలుగా శక్తివంతం చేయాలని సూచించారు. పంచాయతీ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సంఘాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. 20 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోని సాధారణ సేవా కేంద్రం ద్వారా రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తేవడానికి సహకార సంఘాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్, జిల్లా మత్స్య శాఖ అధికారి, కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిన కవిత

- ఘనంగా ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, మార్చి 13 : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఎమ్మెల్సీ కవితక్క ప్రపంచానికి చాటారని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత జన్మదినోత్సవం సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ కావాలని ఢిల్లీలో నిరాహార దీక్ష చేసి హక్కును సాధించేందుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి కవిత అని కొనియాడారు. రామగుండం ప్రాంతంలో ఉద్యమ సమయంలో బతుకమ్మ జాతర నిర్వహించి మహిళలు ఉద్యమ ప్రస్థానంలో పాల్గొనేలా చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు అందె సదానందం, తోకల రమేశ్, కృష్ణవేణి, హారిక రావు, సాయికృష్ణ, రాజు, శ్రీనివాస్, ప్రతాప్, మారుతి, ఐలయ్య, రాజేశ్, కేశవగౌడ్ ఉన్నారు.

రామగిరి మార్చి 13 : సెంటినరీకాలనీలో మైదం స్వప్న ఆధ్వర్యంలో బుధవారం టీబీజీకేఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, వైస్ ఎంపీపీ కాపురవేన శ్రీదేవి భాస్కర్, నాయకులు నాగెల్లి సాంబయ్య, దేవ శ్రీనివాస్, మేడగోని రాజన్న, పింగిలి సంపత్ రెడ్డి, దాసరి మల్లేశ్, కేశవరావ్, శ్రీకాంత్ రావు, సైండ్ల సత్యనారాయణ, మైదం సతీశ్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

BIRTH CHANGE

★భూక్యా రమేష్ S/o శంకర్ R/o H.No. 1-67/2, బట్వంతల్ తేర్లుమద్ది, తేర్లుమద్ది, మం|| ముస్తాబాద్, జి|| రాజన్న సిరిసిల్ల గారికి చెందిన L8031836 నెంబర్ గల పాస్‌పోర్ట్ మీద పుట్టిన తేదిని 01-01-1989 నుండి 20-08-1995 గా మార్చబడినది అని తెలియజేస్తున్నాము. NTK-00000

CHANGE OF NAME

★I, VANGALA NARSIMHULU, R/o. 4-48/1, Gollakunta, Akkannapet, Siddipet, TS. Changed My Name as VANGALA NARSIMHA REDDY, S/o. Vangala Raji Reddy. NT-328404

★I, CHITUKURI ANIL KUMAR, R/o. 8-17, Kothapally H, Karimnagar, TS. Changed My Name as CHITUKURI ANIL, S/o. Chitukuri Kanakaiah. NT-328404

★I, KURIKYALA CHANDRA SHEKAR, R/o. 3-11, Jaina, Dharmapuri, Jagityal, TS. Changed My Name as KUDIKYALA CHANDRA SHEKAR, S/o. Chendraiah. NT-328404

★I, MALLARAM SHANKAR BABU, R/o. 2-15/1, Moodapalli, Rajanna Sircilla TS, have Changed My Name as MAILARAPU SHANKAR, S/o. Mallaram Mallaiah. NT-328404

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, మార్చి13: డీఎస్సీలో ఎస్టీటీకి ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత శిక్షణ కోసం కరీంనగర్, జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలోని అర్హత, ఆసక్తి గల బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు www. tsbcstudycircle. cgg. gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల్లోపు ఉండాలని, రిజర్వేషన్, ఇంటర్, డైట్, టెట్‌లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఇతర వివరాలకు ఫోన్ నంబర్ 0878-226 8686లో సంప్రదించాలని తెలిపారు.

కవయిత్రి మొల్ల జయంతి

జూలపల్లి, మార్చి 13 : వడ్కాపూర్‌లో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి పలువురికి పంచిపెట్టారు. ఇక్కడ నాయకులు అరికొల్ల మల్లేశం, కోరెపు సంపత్, అరికొల్ల కొమురయ్య, కోరెపు ఓదెలు, శనిగరపు శంకరయ్య, దుంపటి తిరుపతి, కోరెపు మొండయ్య, కోరెపు బుచ్చయ్య, కోరెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన మల్లన్న ఉత్సవాలు

జూలపల్లి, మార్చి 13 : మండల కేంద్రంలో నాలుగు రోజుల నుంచి నిర్వహిస్తున్న శ్రీరావుల మల్లికార్జునస్వామి కల్యాణోత్సవాలు బుధవారం ముగిశాయి. ఆలయ ఆవరణలో ఒగ్గుపూజారులు నాగెల్లి పట్నం వేశారు. ఇంటికో బోనం చొప్పున మహిళలు నెత్తిపై పెట్టుకుని ఒగ్గుడోలు చప్పుళ్ల మధ్య ఆలయానికి తరలివచ్చారు. బోనాలు దేవతామూర్తులకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అగ్ని గుండాలు ఏర్పాటు చేయగా, కొంతమంది భక్తులు నడిచివెళ్లారు. పలువురు భక్తులు మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వాహకులు గ్రామస్తులకు అన్నదానం చేశారు.

ఓదెల ఎంపీవో బదిలీ

ఓదెల, మార్చి 13: ఓదెల మండల పంచాయతీ అధికారి అబ్దుల్ వాజిద్‌ను డిప్యూటేషన్‌పై అంతర్గాంకు జిల్లా అధికారులు బదిలీ చేశారు. అలాగే రామగిరి మండల ఎంపీవో భాస్కర్‌ను ఓదెలకు బదిలీ చేయడంతో బుధవారం ఇక్కడ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.

పన్నూరు కార్యదర్శికి సన్మానం

రామగిరి, మార్చి 13 : మండలంలోని పన్నూరు గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శి సరితను ఎంపీటీసీ చిందం మహేశ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, తాటి సతీశ్, గంధం శ్యామ్, సిద్ధం రామనారాయణ, పెరుమాండ్ల శ్రవణ్, పంజల రాకేశ్, మనిదీప్, ఎరవేన అజయ్ పాల్గొన్నారు.

ముగిసిన రామాలయ పుష్కర మహోత్సవాలు

- హాజరైన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్
- వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఈశ్వర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

ధర్మారంలోని శ్రీ రామాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఈశ్వర్, పక్కన జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్

ధర్మారం, మార్చి13: ధర్మారం మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో పుష్కర మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈనెల 10వ తేదీ నుంచి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. చివరి రోజు బుధవారం అర్చకులు ప్రత్యేక పూజ నిర్వహించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలకు చక్రస్నానం చేయించి తిరిగి ప్రవేశం కల్పించారు. కాగా ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ వేర్వేరు సమయంలో హాజరుకాగా ఆలయ కమిటీ చైర్మన్, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ జితేందర్ రావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అర్చకులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన అనంతరం ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పద్మజ జితేందర్ రావు ఆధ్వర్యంలో వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ఉత్సవాలకు హాజరైన భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కొప్పుల పరామర్శ

జూలపల్లి, మార్చి 13 : అబ్బాపూర్‌లో బాధిత కుటుంబ సభ్యులను బుధవారం సాయంత్రం మాజీ మంత్రి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి పరామర్శించారు. గ్రామానికి చెందిన వృద్ధులు చిప్ప ఐలయ్య, గొడిశెల హనుమమ్మ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇక్కడ మాజీ ఎంపీటీసీ కచ్చు బీరయ్య, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నిట్టు కొమురయ్య, నాయకులు పెంట రాజేశ్, నాడెం మల్లారెడ్డి, గొడిశెల ధర్మయ్య పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత

పెద్దపల్లిరూరల్: కొత్తపల్లిలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత

పెద్దపల్లిరూరల్, మార్చి 13: గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆ దిశగా సంబంధిత మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత సూచించారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లిని బుధవారం ఆమె సంబంధిత శాఖాధికారులతో కలిసి సందర్శించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

స్వచ్ఛ గ్రామాలుగా వెలగాలి

ఓదెల, మార్చి 13: గ్రామాల్లో స్వచ్ఛత నెలకొనేలా పంచాయతీ కార్యదర్శులు పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత కోరారు. బుధవారం కొమిరె, లంబాడి తండా గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో పరిశుభ్రతను, సెగ్రిగేషన్ షెడ్, శ్మశాన వాటికలను పరిశీలించారు. ఇక్కడ ఎంపీవో అబ్దుల్ వాజిద్, కార్యదర్శులు శ్రీనివాస్, శ్రీకాంత్, మాజీ ఉపసర్పంచ్ గుగులోతు నిమ్మానాయక్ తదితరులు ఉన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

పెద్దపల్లి: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, మార్చి13: కలెక్టరేట్ ఏవో, రెవెన్యూ సంఘం (టీఆర్ఈఎస్ఏ) జిల్లా అధ్యక్షుడు దుర్శేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ రిక్వెస్ట్ బస్‌స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవిలో ప్రజల దాహార్తి తీర్చిందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం హర్షణీయమని శ్రీనివాస్‌ను అభినందించారు. ప్లాస్టిక్ గ్లాస్‌లు వినియోగించవద్దని సూచించారు. కలెక్టరేట్ రిక్వెస్ట్ స్టాప్ వద్ద బస్సులు ఆపడం లేదని మహిళా ప్రయాణికులు కలెక్టర్‌కు చెప్పగా, గోదావరిఖని డిపో మేనేజర్‌కు ఫోన్ చేసి పర్మనెంట్ బస్టాప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతిరావు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాశ్, తహసీల్దార్ రాజ్‌కుమార్, రెవెన్యూ అధికారులు మహేశ్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల సందర్శన

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 13: రాబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సూచించారు. బుధవారం గోదావరిఖనిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. పరీక్షకు సన్నద్ధతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

సదుపాయాలు కల్పించాలి

మంథని, మార్చి 13 : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కోసం ఏర్పాట్లు చేయాలని మంథని ఆర్డీవో హనుమా నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో మంథని నియోజకవర్గ స్థాయి రాజకీయ నాయకులు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, మంథని నియోజకవర్గంలో ఎలక్షన్ ఖర్చుల వివరాలను పర్యవేక్షించడానికి, జిల్లా ఎన్నికల అధికారి, 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలు పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు, తహసీల్దార్లు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

పొత్కపల్లి స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ

ఓదెల, మార్చి 13: పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ బుధవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. క్రైం రేట్‌ను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సూచనలు చేశారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

పెద్దపల్లి, మార్చి13: లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నిషేధమని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డా కే ప్రమోద్‌కుమార్ హెచ్చరించారు. ప్రైవేట్, సింగరేణి, ధన్వంతరి, ఎన్‌టీపీసీ దవాఖాన సిబ్బందికి బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు పీ కృపాబాయి, వాణిశ్రీ, రాజమౌళి, ప్రోగ్రాం అధికారులు ఎస్ వెంకటేశ్వర్లు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గుండారం రిజర్వాయర్ పరిశీలన

కమాన్‌పూర్, మార్చి 13 : మండలంలోని గుండారం రిజర్వాయర్‌లో నీటి నిల్వలను జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి బుధవారం పరిశీలించారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశ, గింజపాలు పోసుకునే దశలో ఉన్నందున ప్రస్తుతం ఎస్సారెస్పీ ద్వారా డీ-83 విడుదల చేస్తున్న ఆరుతడి నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్‌కుమార్, ఏఈవో ప్రసాద్, ఏఈఈ పాక రమేశ్ ఉన్నారు.

రామగిరి ఖిల్లా అభివృద్ధికి ప్రణాళికలు

రామగిరి మార్చి 13 : చరిత్మాకమైన రామగిరిఖిల్లాను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఆదేశించినట్లు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన తెలంగాణ ప్రాజెక్ట్ కన్సల్టెంట్ టీంతో కలిసి రామగిరిఖిల్లాను సందర్శించారు. ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఖిల్లా సందర్శించి అక్కడ చేపటాల్సిన అభివృద్ధి చరిత్ర కట్టడాల పరిరక్షణపై ప్రణాళికలు రూపొందించేందుకు తగిన కార్యాచరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఖిల్లాను సందర్శించినట్లు తెలిపారు.

మంథని పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థినులు

మంథని, మార్చి13: మంథని పోలీస్ స్టేషన్‌ను ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు బుధవారం సందర్శించారు. ఈ మేరకు ఎస్ఐ వెంకటకృష్ణ చట్టాలపై అవగాహన కల్పించారు. అంతుకు ముందు పాఠశాలలో బాలికల విద్య, చైల్డ్ మ్యారేజెస్, టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా సాధికారిత కోఆర్డినేటర్ డాక్టర్ దయా అరుణ, హెచ్ఎం సుమలత, షీ టీం ఎస్ఐ రాజేంద్రప్రసాద్, డాక్టర్ శివాని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రామగుండం కమిషనరేట్ అడిషనల్ డీసీపీగా రాజు

అడిషనల్ డీసీపీ రాజు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 13: రామగుండం పోలీసు కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్)గా సీ రాజును నియమించారు. ఈ మేరకు బుధవారం అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎస్‌కే జైన్ విడుదల చేసిన బదిలీ ఉత్తర్వుల్లో కరీంనగర్ కమిషనరేట్‌లో అడిషనల్ డీసీపీ(అడ్మిన్)గా ఉన్న సీ రాజు బదిలీతో రామగుండం పోలీసు కమిషనరేట్‌కు రానున్నారు.

ఆయన కళ్లు సజీవం

కోల్‌సిటీ, మార్చి 13 : అతడు మరణించినా కళ్లు మాత్రం సజీవంగా ఉన్నాయి. మరో ఇద్దరు అంధులకు ఆయన నేత్రాలు వెలుగులు ప్రసాదించాయి. గోదావరిఖని పరశురాంనగర్‌కు చెందిన గడ్డి రాజ కొమురయ్య (50) ప్రైవేటు ఐటీఐ మాజీ డైరెక్టర్ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. సమాజ హితం కోసం కొమురయ్య నేత్రాలను దానం చేయడానికి తల్లిదండ్రులు రాజయ్య- రాజమల్లమ్మ, భార్య శ్రీదేవి, కొడుకు రోహిత్, మల్లేశ్, సదానందం, శ్రీనివాస్‌లు ముందుకు వచ్చారు.దీనితో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెక్నీషియన్ ఆరిఫ్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఇక్కడ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, మాజీ కానిస్టేబుల్ దేవి లక్ష్మీనర్సయ్య, బ్లూడార్ట్ కొరియర్ నిర్వాహకులు తదితరులున్నారు.

వేసవి జాగ్రత్తలపై అవగాహన

గోదావరిఖని, మార్చి 13 : సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు జీడీకే ఓసీపీ-5 గనిపై వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం ఆరోగ్య అధికారి డాక్టర్ సుమన్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. డాక్టర్ సుమన్ మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, ప్రథమ చికిత్స గురించి వివరించారు. కార్యక్రమంలో ఓసీపీ-5 మేనేజర్ అనిల్ గాబాలే, రక్షణాధికారి పొనుగంటి శ్రీనివాస్, ప్రభుదాస్, పెరుమాళ్ శ్రీనివాస్, ఫిరోజ్ తదితరులున్నారు.

20న ఆదివరాహ స్వామి హుండీ లెక్కింపు

కమాన్‌పూర్, మార్చి 13 : మండలంలోని ఆదివరాహ స్వామి ఆలయంలోని హుండీలను ఈనెల 20న లెక్కిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కాంతారెడ్డి తెలిపారు. ఆసక్తి గల భక్తులు హాజరు కావాలని కోరారు. అలాగే దేవస్థానంలో కిరాణ సామగ్రి సరఫరా చేయడానికి రూ.50వేల డిపాజిట్‌తో ఏప్రిల్ 1 నుంచి 2025, మార్చి 31 వరకు హక్కులు పొందేందుకు కొటేషన్ ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు టెండర్ ప్రక్రియలో పాల్గొనవచ్చని తెలిపారు.

పరీక్ష కేంద్రంలో విద్యార్థికి అస్వస్థత

ముత్తారం, మార్చి 13: మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో పరీక్ష రాస్తున్న కస్తూర్బాగాంధీ కళాశాలకు చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రోజా బుధవారం పరీక్ష రాస్తూ కింది పడిపోయింది. గమనించిన అధ్యాపకులు హుటాహుటిన మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని మెరుగైన వైద్యం కోసం పెద్దపల్లి తరలించారు. విద్యార్థి పరిస్థితి బాగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

చామనపల్లిలో ఘనంగా పట్నాలు

ధర్మారం, మార్చి 13: చామనపల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం స్వామివారి కల్యాణోత్సవం, నాగవెల్లి పట్నాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్సవానికి విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్వామివారిని దర్శించుకున్నారు. ఇక్కడ మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు శైలేందర్‌రెడ్డి, గొర్లకాపర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు యాదవ్, నాయకులున్నారు.

బీ థర్మల్‌లో నిలిచిన విద్యుదుత్పత్తి

జ్యోతినగర్(రామగుండం) మార్చి 13: పెద్దపల్లి జిల్లా రామగుండంలోని 62.5మెగావాట్ల సామర్థ్యం కలిగిన రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి మళ్లీ అంతరాయం కలిగింది. మంగళవారం సాయంత్రం బాయిలర్ ట్యూబ్ లికేజీగా గుర్తించిన ఇంజినీర్లు వెంటనే యూనిట్‌లో విద్యుత్‌ను నిలిపివేసి యుద్ధప్రతిపాదికన మరమ్మతులు చేపట్టారు. గురువారం సాయంత్రం వరకు ఉత్పత్తి దశలోకి వచ్చేలా పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాగా, తరుచూ యూనిట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతూ, విద్యుదుత్పత్తికి బ్రేక్ పడుతున్నది.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

ముత్తారం, మార్చి 13: ఖమ్మంపల్లిలో బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేశ్‌చారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు రాకేశ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు రాఘవచారి, విశ్వరామ్ గౌడ్, రాకేశ్, సాయిరాం పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల అందజేత

కాల్వశ్రీరాంపూర్: హైస్కూల్‌కు కుట్టు మిషన్లు అందజేస్తున్న నాయకులు

కాల్వశ్రీరాంపూర్, మార్చి 13 : మండలంలోని వెన్నంపల్లి హైస్కూల్‌కు అదే గ్రామానికి చెందిన ఎంబాడి తిరుపతి, రామినేని నవీన్ రూ.18వేల విలువగల రెండు కుట్టు మిషన్లను బుధవారం అందించారు. వారిని గ్రామస్తులు అభినందించగా, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు మధూకర్, దొమ్మటి ప్రభాకర్, రమేశ్, కంది ఆనంద్ తదితరులు ఉన్నారు.

ఘనంగా వీడ్కోలు వేడుక

ఓదెల హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులతో తహసీల్దార్ యాకన్న

ఓదెల, మార్చి 13: ఓదెల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం బుధవారం జరిగింది. విద్యార్థులు ఆటాపాటలతో ఉల్లాసంగా గడిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థాయికి ఎదగాలని తహసీల్దార్ యాకన్న కోరారు. ఇక్కడ ఎంపీటీసీ బోడకుంట లక్ష్మీచినస్వామి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముత్తారం, మార్చి 13: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ వేడుక ఘనంగా జరిగింది. బుధవారం పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఇక్కడ ఎంపీడీవో లలిత, ప్రధానోపాధ్యాయురాలు పద్మాదేవి, లింగం శ్రీనివాస్, లక్ష్మణ్ కుమార్, బద్రి శ్రీనివాస్, స్రవంతి, మంజుల, ఖాజాబీ విద్యార్థులు పాల్గొన్నారు.

అభాపసం రాష్ట్ర కార్యదర్శిగా వెల్ది కవిత

వెల్ది కవితకు రాష్ట్ర సెక్రెటరీగా బాధ్యతలు అప్పగిస్తున్న అఖిల భారత పద్మశాలీ సంఘం నాయకులు

కోల్‌సిటీ, మార్చి 13 : అఖిల భారత పద్మశాలీ సంఘం (అభాపసం) మహిళా విభాగం తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీగా రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన వెల్ది కవిత అనంత రాములును నియమించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని అఖిల భారత పద్మశాలీ సంఘం భవన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర చైర్‌పర్సన్ వనం దుశ్యంతల మహిళా విభాగానికి రాష్ట్ర కార్యదర్శిగా కవితకు బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రం అందజేసి అభినందించారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, గడ్డం జగన్నాథం, భావన రుషి, బాసర పద్మ, వెల్ది అనంత రాములు పాల్గొన్నారు. కాగా రాష్ట్ర సెక్రెటరీగా వెల్ది కవిత ఎన్నిక పట్ల రామగుండం ఏరియా పద్మశాలీ సేవా సంఘం నాయకులు, కుల బాంధవులు హర్షం వ్యక్తం చేశారు.

చిరు వ్యాపారుల నిరసన

జ్యోతినగర్, మార్చి 13: తమ దుకాణాలను తొలగించవద్దని ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ సర్వీస్ రోడ్‌లోని చిరు వ్యాపారులు బుధవారం మేడిపల్లి సెంటర్‌లో ప్లకార్డులు చేతపట్టుకొని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమకు అనుకూలమైన స్థలంలో షెడ్లు నిర్మించిన తర్వాత ఖాళీ చేస్తామని అప్పటివరకు దుకాణాలను తొలగించవద్దన్నారు. అనంతరం గోదావరిఖనికి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు వారు వినతిపత్రం అందజేసి వేడుకున్నారు. ఇక్కడ చిరు వ్యాపారులు పెంట తిరుపతి, రేసు గోవర్దన్, సుద్దాల రేవంత్, రజనీకాంత్, రాజేశం, ఎండీ ఖదీర్, మూర్తి, మధు, తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

కోల్‌సిటీ, మార్చి 13 : కంటి సమస్యతో బాధపడుతున్న నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. ఈమేరకు బుధవారం స్థానిక లయన్స్ భవన్ నుంచి ప్రత్యేక బస్సులో బాధితులను కరీంనగర్ రేకుర్తి కంటి దవాఖానకు తీసుకెళ్లారు. క్లబ్ అధ్యక్షురాలు లయన్ తానిపర్తి విజయలక్ష్మి, కార్యదర్శి బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రేకుర్తి కంటి దవాఖానకు తీసుకవెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి తిరిగి గమ్య స్థానాలకు చేర్చారు. ఇక్కడ మేనేజర్ శంకరయ్య, రంగమ్మ, సత్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

90 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

ధర్మారం,మార్చి13: మండలంలోని మల్లాపూర్ శివారులో గల బైరెడ్డిపల్లిలో కొందరు వ్యక్తులు అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని మూల రాజిరెడ్డి ఇంటిని అద్దెకి తీసుకొని చుట్టుపక్కల ప్రజల నుంచి రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొని నిల్వ ఉంచారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రాజేశ్, సిబ్బంది మహేందర్, చంద్ర శేఖర్, సునీల్‌తో కలిసి దాడులు నిర్వహించారు. ఇంట్లో ఉన్న 90 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్‌కు చెందిన పర్వతం శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ఆర్నకొండకు చెందిన పర్వతం తిరుపతి, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లికి చెందిన చింతల శ్రీనివాస్, చింతల తిరుపతి నిల్వ చేసినట్లు గుర్తించినట్లు వివరించారు. దాడి సమయంలో పర్వతం శ్రీనివాస్, పర్వతం తిరుపతి పట్టుబడగా, చింతల శ్రీనివాస్, చింతల తిరుపతి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పాత రిజిస్ట్రేషన్ ప్రకారమే భూములు కొనుగోలు చేయాలి

మంథని, మార్చి 13: నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో కోల్పోతున్న తమ భూములను పాత రిజిస్ట్రేషన్ ధరల ప్రకారం కాకుండా కొత్త భూముల రిజిస్ట్రేషన్ ధరల ప్రకారం తమ భూములు ప్రభుత్వం కొనుగోలు చేయాలని నిర్వాసితురాలు విజయలక్ష్మి అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం మంథని ఆర్డీవో హనుమా నాయక్‌కు ఆమె వినతి పత్రం సమర్పించారు. తాము కోల్పోతున్న భూములకు ఎకరానికి రూ.35 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఇవ్వాలని కోరారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

మంథని, మార్చి13: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలుపడంపై జిల్లాలోని ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ఇక్కడ ప్రభాకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉన్నారు.